# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 169 బుధవారం | 03 జనవరి 2024 | పేజీలు : 08 | వెల రూ. 5


## కొండా సురేఖకు రాజన్న ప్రసాదం



నూతన సంవత్సరం సందర్భంగా దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయ అర్చకులు బుధవారం దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను కలిసి ఆశీర్వచనం అందించి రాజన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల శివ, స్థానాచారి, అప్పాల భీమాశంకర్, వేదపండితులు పాల్గొన్నారు.
**- వరంగల్ వాయిస్, వరంగల్**

## మేయర్‌కు చెక్..!




వివరాలు 2లో..

| గ్రేటర్‌లో అసమ్మతి సెగలు | అవిశ్వాసం వైపు అడుగులు | పావులు కదుపుతున్న కాంగ్రెస్ నేతలు | బీఆర్ఎస్‌ను వీడుతున్న కార్పొరేటర్లు |
|---|---|---|---|

వరంగల్ మహా నగరపాలక సంస్థలో అసమ్మతి సెగలు కక్కుతోంది. అవిశ్వాసంవైపు అడుగులు పడుతున్నాయి. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీలోని సీనియర్ నేతలతోపాటు ఇటీవల ఆ పార్టీలో చేరిన వారు ముందుండి చక్రం తిప్పుతున్నారు. గ్రేటర్ పరిధిలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇటీవల కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులు విజయం సాధించడంతో బల్దియాలో ఆ పార్టీ పట్టు బిగిస్తోంది. అయితే ఇంతకాలం అధికార గర్వంతో పాటు మేయర్ ఒంటెద్దు పోకడలు, కక్షసాధింపు చర్యలకు విసుగెత్తిన సొంత పార్టీ కార్పొరేటర్లు గతంలో పలు మార్లు ఆమెపై తిరుగుబాటు బావుటా ఎగుర వేశారు. ఇప్పుడు వారంతా మేయర్‌పై ప్రతీకారం తీర్చుకునేందుకు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. అయితే ఆ పార్టీ అవిశ్వాసాన్ని ప్రవేశ పెట్టేందుకు కావాల్సిన మెజారిటీని సమకూర్చుకునే పనిలో పడింది. దీనికి తోడు మేయర్ గుండు సుధారాణి, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ పాలక వర్గం ఏర్పడి మూడేళ్లు పూర్తి కావడానికి మరో నాలుగు నెలలు గడవున్న నేపథ్యంలో అప్పటి వరకు వేట్ చేద్దామన్న ధోరణిలో కాంగ్రెస్ నేతలున్నారు. **- వరంగల్ వాయిస్ ప్రతినిధి**

## మహిళా విద్యా ప్రదాత సావిత్రిబాయి ఫూలే

### పాస్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్

### పలువురికి సన్మానాలు



8లో..

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

### అందుబాటులో చాలినన్ని దరఖాస్తు ఫారాలు

### కలెక్టర్ సిక్తా పట్నాయక్



2లో

## 12నుంచి స్కూళ్లకు సెలవులు



### ప్రకటించిన ప్రభుత్వం

రాష్ట్రంలోని పాఠశాలలకు ప్రభుత్వం సంక్రాంతి సెలవులు ప్రకటించింది. జనవరి 12 నుంచి 17వ తేదీ వరకు ఆరు రోజుల పాటు సెలవులు ఉంటాయని వెల్లడించారు. మిషనరీ స్కూళ్లకు మినహా అన్ని స్కూళ్లకు ఈ సెలవులు వర్తిస్తాయని పేర్కొంది. కాగా జనవరి 13న 2వ శనివారం కాగా 14న భోగి, 15న సంక్రాంతి, 16న కనుమ పండుగలున్నాయి.
**- వరంగల్ వాయిస్, వరంగల్**

# మేయర్‌కు చెక్..!



## గ్రేటర్‌లో అసమ్మతి సెగలు
## అవిశ్వాసంవైపు అడుగులు
## పావులు కదుపుతున్న కాంగ్రెస్ నేతలు
## బీఆర్‌ఎస్‌ను వీడుతున్న కార్పొరేటర్లు

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** వరంగల్ మహా నగర పాలక సంస్థలో అసమ్మతి సెగలు రాజుకుంటుంది. ఇంతకాలం అధికార గర్వంతో వ్యవహరించిన మేయర్, డిప్యూటీ మేయర్ లకు చెక్ పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు పావులు కదుపుతున్నారు. ఇప్పటికే బీఆర్ ఎస్ పార్టీకి చెందిన పలువురు కార్పొరేటర్లు కూడా కాంగ్రెస్ కు అండగా నిలిచేందుకు ముందుకు రావడంతో



అవిశ్వాసంవైపు అడుగులు వేస్తున్నారు. అయితే మూడు సంవత్సరాల నిబంధన అడ్డురావడంతో కాసింత నెమ్మదించారు. గ్రేటర్ వరంగల్ కు 30 ఏప్రిల్ 2021లో ఎన్నికలు నిర్వహించగా మే 7న మేయర్ గా గుండు సుధారాణి, డిప్యూటి మేయర్ గా రిజ్వానా షమీమ్ మసూద్ ఎన్నికయ్యారు. అయితే అప్పటి అధికార బీఆర్ ఎస్ పార్టీకి 48 మంది కార్పొరేటర్లుండగా బీజేపీ 10, కాంగ్రెస్ నాలుగు, ఇతరులు నలుగురు ఉన్నారు. అయితే అసెంబ్లీ ఎన్నికలకు ముందే పలువురు బీఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధపడగా చివరి నిమిషంలో బ్రేకులు పడ్డాయి. అయినప్పటికీ వారంతా లోపాయికారిగా కాంగ్రెస్ పార్టీ విజయానికి పాటుపడ్డారన్న ప్రచారం సాగింది.

### చక్రం తిప్పుతున్న నేతలు..

నగర పాలక సంస్థలో మొత్తం 66మంది కార్పొరేటర్లు ఉన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ అవిశ్వాసాన్ని ప్రవేశ పెట్టాలంటే 34మంది కార్పొరేటర్ల మద్దతు అవసరం ఉంటుంది. ఆ పార్టీకి కేవలం నలుగురు కార్పొరేటర్లు ఉండగా అసెంబ్లీ ఎన్నికలకు ముందు సీనియర్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ బీఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరారు. దీంతో ఆ పార్టీ బలం ఐదుకు చేరింది. గ్రేటర్ పరిధిలో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులు విజయం సాధించడంతో ఎక్స్ అఫిషియో సభ్యులుగా కాంగ్రెస్ పార్టీకి నలుగురి బలం పెరిగింది. దీనికితోడు పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సంసిద్ధత వ్యక్తం చేయడంతో వారందరినీ కలుపుకొని అవిశ్వాసాన్ని ప్రవేశ పెట్టేలా ప్లాన్ వేస్తున్నారు.

### కొలిక్కి వచ్చిన మంతనాలు..

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఇంత కాలం వివక్షకు గురైన పలువురు బీఆర్ ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్ కండువా కప్పుకునేందుకు సిద్ధపడ్డారు. గత వారం, పది రోజులుగా అంతర్గతంగా జరుగుతున్న మంతనాలు కొలిక్కి వచ్చాయి. తొలుత వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు చురుకైన పాత్ర పోషించి పలువురు కార్పొరేటర్లతో మంతనాలు జరిపారు. పశ్చిమ నుంచి ఆరుగురు కార్పొరేటర్లతోపాటు వర్ధన్నపేట నియోజకవర్గంనుంచి మరో ఐదారుగురు కాంగ్రెస్ కండువా కప్పుకునేందుకు సిద్ధపడ్డారు. అదే విధంగా మంత్రి కొండా సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్న వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి ఎనిమిది నుంచి పది మంది కార్పొ రేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు ప్రచారం సాగుతోంది. అ మేరకు మంత్రి సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళితో ఇప్పటికే చర్చలు జరిగినట్లు తెలుస్తోంది.

### కలిసొస్తున్న మూడు సంవత్సరాల నిబంధన..

మేయర్ గుండు సుధారాణికి మూడు సంవత్సరాల నిబంధన కలిసొస్తుందనే చెప్పవచ్చు. పురపాలక నిబంధనల మేరకు పాలకవర్గం ఏర్పడి మూడేళ్లు పూర్తి అయిన తర్వాతే అవిశ్వాసం పెట్టేందుకు అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో గ్రేటర్ వరంగల్ పాలకవర్గానికి మరో నాలుగు నెలల గడువు ఉందనే చెప్పవచ్చు. మే 7, 2021న నగర మేయర్ గా గుండు సుధారాణి, డిప్యూటీ మేయర్ గా రిజ్వానా షమీమ్ మసూద్ ఎన్నికయ్యారు. మే 6, 2024 వరకు వీరి పదవీ కాలం మూడు సంవత్సరాలు పూర్తవుతుంది. అప్పుడే వీరిపై అవిశ్వాసం పెట్టేందుకు అవకాశం ఉంటుంది. ఈ మేరకు మేయర్ గుండు సుధారాణి, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్ ను గద్దె దింపడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కార్యాచరణను అమలు చేస్తున్నారు.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

## అందుబాటులో చాలినన్ని దరఖాస్తు ఫారాలు
## కలెక్టర్ సిక్తా పట్నాయక్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించేందుకు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. హనుమకొండ నక్కలగుట్టలోని వాటర్ ట్యాంక్ వద్ద జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ చదివి వినిపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించనున్న పథకాలకు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి దరఖాస్తులను ఈనెల 6వ తేదీ వరకు స్వీకరిస్తున్నామన్నారు. దరఖాస్తు పత్రంలో సరైన వివరాలను నింపి ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ లను జత చేసి వార్డు సభ, గ్రామసభల్లో అందజేయాలన్నారు. దరఖాస్తు ఫారాలు సరిపోను ఉన్నాయని, ఎలాంటి కొరత లేదని ఒకవేళ ఇంకా అవసరమైతే దరఖాస్తు ఫారాలను సిద్ధం చేస్తామన్నారు. ప్రజా పాలన కౌంటర్ల వద్ద దరఖాస్తు ఫారాలను తీసుకోవచ్చని ప్రజలకు సూచించారు. దరఖాస్తు పత్రం నింపేటప్పుడు ఏవైనా సందేహాలు ఉంటే ప్రజా పాలన కౌంటర్ల వద్ద హెల్ప్ డెస్క్ ల వద్ద ఉండే అధికారులను అడగవచ్చునని పేర్కొన్నారు. జనవరి ఆరో తేదీ వరకు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. ప్రజాపాలన నిర్వహించే ఒక్కో వార్డు సభలో దరఖాస్తుదారులనుంచి పత్రాలను స్వీకరించేందుకు పది కౌంటర్ల వరకూ ఏర్పాటు చేశామన్నారు. కౌంటర్లను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయడం వలన ప్రజల నుంచి ఎప్పటికప్పుడు దరఖాస్తులను స్వీకరిస్తున్నారని దీంతో జనం ఎక్కువగా ఉండడం లేదని, కావున హడావుడి లేదని, ప్రశాంత వాతావరణం ఉన్నందున సరైన వివరాలతో దరఖాస్తు పత్రాన్ని నింపి వార్డు సభలు నిర్వహించే కౌంటర్ల వద్ద ప్రజలు అందజేయాలన్నారు. ఒక కుటుంబానికి ఒకే దరఖాస్తు ఫారం ఇవ్వడం జరిగిందని, దానిలోనే అభయ హస్తం గ్యారెంటీలకు సంబంధించిన పథకాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. గడువు తేదీనాటికి ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ సంతోష్ బాబు, ఇతర అధికారులు, డివిజన్ వాసులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ కార్పొరేటర్లు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సంయుక్త ఆధ్వర్యంలో పలువురు బీఆర్ ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్ కండువా కప్పుకునేందుకు సిద్ధపడ్డారు. ఈ మేరకు బుధవారం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకునేందుకు హైదరాబాద్ తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో వేముల శ్రీనివాస్, చీకటి శారద ఆనంద్, మామిండ్ల రాజుతోపాటు పలువురు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు తాడిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్ తదితరులు హైదరాబాద్ తరలి వెళ్లిన వారిలో ఉన్నారు. అయితే బుధవారం రాత్రి ముఖ్యమంత్రిని కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు.

## నాణ్యత ప్రమాణాలు పాటించండి

### కుడా వైస్ చైర్మన్, బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్, బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. బుధవారం కడిపికొండలో కుడా నిధులతో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ పనులను ఆయన క్షేత్ర స్థాయిలో పర్యటించి కొనసాగుతున్న పనుల తీరును పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దిష్ట గడువులోగా నాణ్యతతో పనులను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కుడా ఈఈ భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల లబ్ధిదారులను అర్హులుగా గుర్తించండి

## మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో 3000ఇండ్లను నిర్మాణం చేపట్టిన ఏకైక నియోజకవర్గం పరకాలైనని అన్నారు. ఎంపిక చేసిన లబ్ధిదారులను అభయ హస్తం పథకంలో ఇందిరమ్మ ఇళ్లు జాబితాలో చేర్చాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకంలో నిర్మాణంలో ఉన్న ఇండ్లకు ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల్లో చేర్చి బిల్లులు చెల్లించాలని కోరారు. పార్టీలకు అతీతంగా, జిల్లా కలెక్టర్లు, అధికారుల ప్రత్యక్షంగా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇల్లు నిర్మాణ పనులు ప్రారంభం చేసిన వారికి మంజూరు పత్రాలు అందజేయడం జరిగింది. లబ్ధిదారులు ఉన్న ఇండ్లను కూల్చేసి, అప్పోసొప్పో చేసి నూతన ఇండ్లను నిర్మించుకుంటున్న లబ్ధిదారులను ఇండ్లను రద్దు చేయడం సరికాదని అన్నారు. గృహలక్ష్మి పథకంలో నిర్మాణ దశలో ఉన్న ఇండ్ల లబ్ధిదారులను రద్దు చేయొద్దని కోరారు. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పునరాలోచన చేయాలని కోరారు. లబ్ధిదారులకు న్యాయం చేయకుంటే వారికి అండగా ఉండి వారి పక్షాన పోరాడతామని హెచ్చరించారు. ఒక్క పరకాల నియోజకవర్గంలో గృహలక్ష్మి పథకంలో ఇండ్లు నిర్మాణం ఎక్కువగా చేపట్టారన్నారు. కాకుంటే మళ్లీ అధికారులతో పునః పరిశీలన చేసి లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బొల్లోజు కుమారస్వామి, కాంతాల కేశవ రెడ్డి, రేవూరి సుధాకర్ రెడ్డి, పాపాని రవీందర్, రేవూరి ప్రవీణ్ రెడ్డి, బాషబోయిన సాగర్, ఎండీ అంకూస్, పూజారి రాము, నత్తి సుధాకర్, రంపీసా మనోహర్, పెరుమాండ్ల భిక్షపతి, వడ్డేపల్లి వేణు పాల్గొన్నారు.



### బాధిత కుటుంబానికి చల్లా పరామర్శ..

**వరంగల్ వాయిస్, పరకాల :** నియోజకవర్గ కేంద్రంలో ఇటీవల మృతిచెందిన బట్టు లక్ష్మి కుటుంబాన్ని బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించి ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ నాయకుడు మేకల దేవేందర్ ను పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చల్లా ధర్మారెడ్డి వెంట పరామర్శించిన వారిలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ప్రతి చట్టంపై అవగాహన అవసరం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ది.నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి హనుమకొండ బాలసముద్రంలోని ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఆనంద నిలయం అనాథ బాలికల హాస్టల్ పిల్లలకు దుప్పట్లు, స్వెటర్స్ ఉచితంగా అంద జేయడం జరిగింది. అనంతరం పిల్లలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ చలి ఎక్కువగా ఉండటంతో పిల్లలు ఇబ్బంది పడకూడదని దుప్పట్లు, స్వెటర్స్ ఏర్పాటు చేశామని, ఇక్కడ ఉండే పిల్లలు అంతా పేద, అనాథ పిల్లలు అని అన్నారు. పిల్లలు బాగా చదువు కోవాలని, క్రమశిక్షణతో మంచి నడవడికతతో, ఒక లక్ష్యం పెట్టుకొని చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదువు కోవాలన్నారు. అనంతరం పిల్లలకు, సిబ్బందికి వినియోగదారుల చట్టం గురించి డాక్టర్ అనితా రెడ్డి అవగాహన కల్పించారు. ప్రతి చట్టం పై అవగాహన అవసరం అని అన్నారు. పిల్లలు చిన్నతనం నుంచే వినియోగదారపు మెలకువలు నేర్చుకోవాలని తెలిపారు. ఎంత చిన్న వస్తువులను కొన్నా రశీదు తీసుకోవాలని, పెద్ద వస్తువులకు రశీదుతో పాటు గ్యారెంటీ కార్డు, వారంటీ కార్డు తీసుకోవాలని అప్పుడే మనం ఏ విధంగా మోసపోయినా వినియోగదారుల కోర్టులో కేసు వేయ వచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి, కరుకాల ఆర్విక, వార్డెన్ సుజాత, సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

## అయోధ్య అక్షింతలు అందుకున్న ఎర్రబెల్లి రేణుక-ప్రదీప్ రావు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** అయోధ్య రాముడి అక్షింతలు బీజేపీ నేత ఎర్రబెల్లి రేణుక-ప్రదీప్ రావు దంపతులకు బుధవారం అందుకున్నారు. అక్షింతలతో పాటు అయోధ్య రామ మందిరానికి సంబంధించిన కరపత్రాలను సైతం వారు స్వీకరించారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ సీతారామచంద్రుల అనుగ్రహం మన అందరిపైన ప్రసరించాలని, దేశమంతా రామమయం కావాలని కోరుకుంటూ ఈనెల 22న అయోధ్యలో భవ్యమైన, దివ్యమైన రామమందిరం ప్రారంభోత్సవం అవుతున్న శుభ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ప్రజలందరూ దీపావళి పండుగ జరుపుకోవాలని కోరుకున్నా

## ది లీడర్ అవార్డ్స్ ప్రదానం



**వరంగల్ వాయిస్, కార్పొరేషన్ :** సావిత్రి భాయి పూలే 193వ జయంతి సందర్భంగా బుధవారం హైదరాబాద్ గాంధీభవన్ ప్రకాశం హాల్‌లో తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి ఆధ్వర్యంలో 2023 స్థానిక తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన మహిళలకు గుర్తించి వారికి ది లీడర్ అవార్డ్స్ ప్రదానం చేసినట్లు తెలంగాణ రాష్ట్రం బీసీ ఫెడరేషన్ కులాల సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీర్తి యుగేందర్ తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి సోమలక్ష్మి, వర్దన్నపేట నుంచి వనజ పటేల్, వరంగల్ పశ్చిమ నుంచి స్రవంతి శాలువాలు కప్పి, పుష్ప గుచ్చాలు, మెమొంటోలతో సన్మానం చేశారని వారు తెలిపారు. ఈ సందర్భంగా సోమలక్ష్మి, వనజ పటేల్, స్రవంతిలు తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర కమిటీకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు బెల్లాపు దుర్గారావు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కొత్తపల్లి బాయమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు అందరూ, తెలంగాణ రాష్ట్రంలో గల 119నియోజకవర్గాల కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు అత్యంత చురుకుగా పాల్గొని సమావేశం విజయవంతం చేశారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీర్తి యుగేందర్ తెలియజేశారు.

## అయోధ్య రామ మందిర అక్షింతల వితరణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** అయోధ్య శ్రీరాముడి అక్షింతల వితరణ కార్యక్రమం జనవరి 1 నుంచి 15 వరకు వితరణ కార్యక్రమం జరుగుతున్న సందర్భంగా భక్తి శ్రద్ధలతో బుధవారం రోజు చింతల్, పాత చింతల్, ఆర్ఎస్ నగర్, జేబీ నగర్, చంద్రవదన్ కాలనీ, పుప్పాల గుట్ట, ఏసీ రెడ్డి నగర్ ప్రాంతాలలోని ప్రజలకు అక్షింతలు వితరణ చేయడం జరిగింది. సుమారు 1000ఇండ్లకు పంపిణి చేయడంతో పాటు జనవరి 22న రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట చేసే సమయంలో ప్రజలు పాటించాల్సిన నియమాలు తెలిపారు. అయోధ్య శ్రీరామ మందిర తీర్థ క్షేత్ర ట్రస్ట్ ద్వారా విచ్చేసిన అక్షింతలను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ కార్యక్రమంలో జట్టుగా వివిధ ప్రాంతాలలో అక్షింతల వితరణ చేసిన వారు సమ్ యోజక్ జులా పెల్లి సుగుణకర్, సహ సమ్ యోజక్ ఆడేపు వెంకటేష్, కారపుడి రాజు, పుప్పాల శ్రీనివాస్, సభ్యులుగా గడల రమేష్, ఓరుగంటి రాజ్ కుమార్, బంక రాజ్ కుమార్, జోగు రాజేంద్రప్రసాద్, అంకటి శేఖర్, మార్త రాజు, గుండేటి రాజు, చిదురాల రాజు, మన్నాటి నవీన్, దుస్సా శ్రీధర్, సిద్ధ రాజు, పంజబోయిన దేవేందర్, వీరప్రతప్, మడ్లపెల్లి నరేష్, మెడిషెట్టి మధు, జోగు మధు కుమార్, శామకురి నవీన్, ఆకారపు శేఖర్, హిందుత్వ వాదులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఫోరం అధ్యక్షుడికి రెడ్యానాయక్ పరామర్శ



**వరంగల్ వాయిస్, డోర్నకల్:** మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వెన్నారం సర్పంచ్ బోయినపల్లి వెంకన్నను మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ బుధవారం పరామర్శించారు. ఇటీవల మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటికి తిరిగి వచ్చిన వెంకన్నను ఆయన స్వగృహం కలిసి ఆరోగ్య విషయాలపై అడిగి తెలుసుకున్నారు. పూర్తి ఆరోగ్యంగా కోలుకోవాలని కోరారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నున్న రమణ, ఎంపీపీ బాలు నాయక్, సోసైటీ అధ్యక్షుడు భిక్షం రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం, నాగేశ్వర రావు, భిక్షం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్యారెంటీ పథకాల అమలుకు ప్రజా పాలన

## అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ



**వరంగల్ వాయిస్, పరకాల :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాల అమలు కోసం ప్రజాపాలన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ అన్నారు. నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రజా పాలన సదస్సు కౌంటర్లను ఆయన పరిశీలించారు. ఇప్పటివరకు కౌంటర్ల ద్వారా తీసుకున్న దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించారు. ప్రజా పాలన సదస్సులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జనవరి 6 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రజా పాలన సదస్సులు కొనసాగుతాయని తెలిపారు. ఈ సదస్సులో ఆరు గ్యారెంటీ పథకాలకు సంబంధించిన వివరాలను ఒకే దరఖాస్తు ద్వారా స్వీకరించడం జరుగుతుందని చెప్పారు. ప్రతి గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన కౌంటర్లలో ప్రజలు దరఖాస్తులు ఇవ్వాలని చెప్పారు. రేషన్ కార్డు లేని వారి కోసం ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ కౌంటర్లలో దరఖాస్తులు ఇవ్వాలని ఆయన సూచించారు. దరఖాస్తుల స్వీకరణలో సిబ్బంది నిర్లక్ష్యం చేయవద్దని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ అనంతరం వాటిని సంబంధిత అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ప్రజలు అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే వాటిని పరిష్కరించాలని సంబంధిత సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఆయన వెంట నడికూడ మండల తహసీల్దారు నాగరాజు, గ్రామ సచివాలయ కార్యదర్శి భార్గవి, గ్రామ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల చదువుపై పోరాడిన ధీశాలి సావిత్రి బాయి

## ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి రమేష్




**వరంగల్ వాయిస్, వరంగల్ :** సామాజిక రుగ్మతలను నిరసించిన ఉద్యమకారిణి సావిత్రి భాయి పూలే జీవితం మహిళా ఉద్యమాలకు ఎంతో స్ఫూర్తిదాయకం అని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రి బాయి పూలే 193వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పూలే దంపతుల కృషి వల్లనే ఈ దేశంలో కులాలకు అతీతంగా స్త్రీలకు, విద్య అందించబడుతున్నదని తద్వారా సాంఘిక దురాచారాలు కొంత దూరమయ్యాయని ఈక్రమంలో ప్రభుత్వాలు అన్నిరంగాల్లో మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని మనువాద బ్రాహ్మణీయ భావజాలం పెను ప్రమాదంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో సగ భాగమైన మహిళల రక్షణే సమాజ రక్షణని, అందుకోసం మహనీయుల ఆశయాలను కొనసాగించడమే మనం వారికి ఇచ్చే నిజమైన నివాళి అవుతుందని కార్యకర్తలు, మహిళలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, బీఎల్ఎఫ్ తూర్పు నియోజకవర్గ కన్వీనర్ ఐతం నాగేష్, పార్టీ నాయకులు నలివేల రవి, తియ్యారపు కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యవస్థను మార్చే శక్తి మహిళలకే సాధ్యం



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** ఇల్లాలి చదువు ఇంటికి వెలుగే కాకుండా వ్యవస్థనే మార్చే శక్తి మహిళలకు ఉందని టీఎస్ యూటీఎఫ్ మండల నాయకురాలు వరలక్ష్మి అన్నారు. మైనార్టీ గురుకులం ప్రిన్సిపాల్ రిజ్వాన సమక్షంలో బుధవారం మండల కేంద్రంలోని మైనార్టీ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాటి సమాజంలో దేశంలో మహిళలు ద్వితీయ శ్రేణి పౌరులుగా అణిచివేతకు గురయ్యారని వారికి విద్య ద్వారానే సమూలమైన మార్పు సాధ్యమని గ్రహించి దేశంలో మొట్టమొదటిసారిగా మహిళ పాఠశాలను ఏర్పాటు చేసిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. ఆమె స్ఫూర్తిని ఆదర్శం తీసుకొని మహిళలందరూ తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని కోరారు. ఎందరో మహిళలు అనిచవేత గురవుతున్నారని, ఇప్పటికీ ఎన్నో సమస్యలు వారిని వెంటాడుతున్నాయన్నారు. సమాజ స్థాపన జరగాలన్న, అందరికీ విద్యా అందుబాటులో ఉండాలన్న మహిళలు చదవవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమావేశంలో యూటీఎఫ్ మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ అజీజ్, శివప్రసాద్ జిల్లా కార్యదర్శులు వెంకటేశ్వర్లు, వివేక్, కేజీబీవి ప్రిన్సిపాల్ మున్ని, శ్రీనివాస్, అమీనా, గ్రేసమ్మ, రేణుక, రాములు, ప్రసాద్ అనూష తదితరులు పాల్గొన్నారు.

## దళిత, బహుజనుల ఆశాజ్యోతి సావిత్రి పూలే




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దళిత, బహుజనుల ఆశాజ్యోతి సావిత్రి బాయి పూలే అని హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల(కో ఎడ్యుకేషన్) ప్రిన్సిపాల్ ఎస్.ధర్మేంద్ర అన్నారు. తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్ ధర్మేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో కళాశాలలోని మహిళా అధ్యాపకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు ఎన్ రత్నమాల, జిల్లా నాయకురాలు టి.భావణి, దివ్య, ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఇ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ మాధవి, బి.విజయ నిర్మల, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి పూలే గొప్ప సంఘ సంస్కర్త



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మహిళా విద్య కోసం కృషి చేసిన మహాత్మా సావిత్రి భాయి పూలే 194వ జయంతి వేడుకలు బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన సావిత్రి భాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్బంగా బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ మాట్లాడుతూ అంటరానితనం కొనసాగుతున్న ఆ కాలంలోనే విద్యతోనే సమాజం లో మార్పు సాధ్యమని నమ్మి మహిళల కోసం మొదటి మహిళా పాఠశాలను నెలకొల్పి మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా ఖ్యాతి గాంచిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రి భాయి పూలే అని కొనియాడారు. మహిళలు కేవలం వంటింటికే పరిమితమైన ఆ కాలంలోనే మహిళాభ్యున్నతికి పాటుపడిన సావిత్రి భాయి పూలే నేటి తరం మహిళాలోకానికి స్ఫూర్తి ప్రదాత అని తెలిపారు. బడుగు, బలహీన వర్గాలు విద్య తోనే అభివృద్ధి చెందుతారని, వారిని చైతన్యవంతులను చేసిన మహనీయురాలు సావిత్రి భాయి పూలే అని కొనియాడారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి అని, మహిళాభ్యున్నతికి పాటుపడిన సావిత్రి భాయి పూలే జీవితం స్ఫూర్తి దాయకం అని తెలిపారు. గత ప్రభుత్వాలు డెబ్బై ఏళ్లుగా తొక్కి పెట్టిన మహిళా భిల్లును నేడు ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటులో ఆమోదం పొందించి సావిత్రి భాయి పూలే ఆశయాలను ఆచరణలో చేసి చూపారని తెలిపారు. సావిత్రి భాయి పూలే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సమాజాభివృద్ధికి కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, 15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, జిల్లా, మండల నాయకులు పైండ్ల రాజేష్, గడ్డల శేఖర్, జలగం రవి, నూకల నవీన్, తాటి జగదీష్, శివసాయి, శ్రీనాథ్, సీహెచ్.శ్రీనివాస్, ఎన్.సందీప్, శ్రీనివాస్ చారి, కుమ్మరికుంట్ల శివ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తికి ప్రతిరూపం సావిత్రి బాయి పూలే



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా సుబేదారి ముస్లిం కమ్యూనిటీ హాల్ లో జయంతి ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 59వ డివిజన్ కార్పొరేటర్ వసంత మహేందర్, జిల్లా సంక్షేమ అధికారి కె.మధురిమ, శాంతి అండ్ న్యాయ ఉద్యమాధికారి నధీమ్ బేగ్, టైలరింగ్, మగ్గం టీచర్లు భాగ్య, పద్మ, మాధవి, మహిళలు, వార్డు పెద్దలు ముస్లిం మహిళామణులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన వక్తగా వచ్చినా ప్రొఫెసర్.కుమారస్వామి మాట్లాడుతూ అణగారినవర్గాలకు, అణచివేయబడుతున్న స్త్రీలకు దిశానిర్దేశం చేసి అనేక సామాజిక రుగ్మతలు రూపుమాపిన గొప్ప వనిత సావిత్రిబాయి పూలే అని చరిత్రను వివరించారు. డీడబ్ల్యూఓ మాట్లాడుతూ మహిళలను ఉద్దేశించి తమ హక్కులను, పత్రాలను గుర్తు చేస్తూ ధైర్యంగా మహిళలు అన్నీ వర్గాలలో ముందడుగు వేయాలని చెప్పారు. సిరి స్వచ్ఛంధ సంస్థ డైరెక్టరు డా.పరికి.సుధాకర్ మాట్లాడుతూ ఎన్నో కష్టాలు భరించి బహుజన బిడ్డలకు చదువు చెప్పి, ఎంతో మంది జీవితాలను తీర్చిదిద్దిన మొట్టమొదటి ఉపాధ్యాయురాలు ఆమె అని సావిత్రి బాయి పూలే సేవలను కొనియాడారు. అదే విధంగా అల్ రొశిణి వెల్ఫేర్ సొసైటి డైరెక్టరు శెరిఫున్నిస సావిత్రిబాయి గొప్పతనాన్ని వివరించారు. మధురిమ, వసంత, భాగ్య, పద్మ, స్వప్న, మాధవి, లత, సునీత, మానస మహిళలను అభినందిస్తూ శాలువా షీల్డ్ లతో సన్మానించారు.

## పూలే దంపతుల జీవితమే ఉద్యమం




**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ ముఖ్యఅతిథి గా పాల్గొని జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతులు తమ జీవితమే ఒక సామాజిక ఉద్యమంగా గడిపారు. 19వ శతాబ్దం నాటి భారతీయ సమాజ పరిస్థితిలను ఎదుర్కొని ఒక సామాజిక బాధ్యతను నిర్వర్తించడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సభా అధ్యక్షురాలు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సౌజన్య మాట్లాడారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని కళాశాలలో 21వ శతాబ్దం-సావిత్రిబాయి పూలే ఆలోచన విధానం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రథమ బహుమతి కె.రమ్య ద్వితీయ బహుమతి జె రమ్య, తృతీయ బహుమతి ఆస్మా గెలుపొందారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర విభాగం పూర్వ విద్యార్థులు, మహనీయుల చిత్రపటాలు సావిత్రిబాయి పూలే - కృష్ణవేణి, రాణి, మహాత్మ జ్యోతిరావు పూలే -అనూష, పూజిత, డాక్టర్ బీఆర్ అంబేద్కర్-ప్రీతి, సరస్వతి మహనీయుల చిత్రపటాలను కళాశాల ప్రిన్సిపాల్ కు అందించారు. అర్థశాస్త్ర విభాగం అధ్యాపకులు యూజీసీ నెట్ అర్థశాస్త్ర పుస్తకాలను కళాశాల లైబ్రరీకి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా.మధుశ్రీ, డా.భాగ్యలక్ష్మి, డా.లలిత కుమారి, డా.లక్ష్మీనారాయణ, డా.రవీందర్, డా.నాగరాజు, డా.విజయ, డా.కవిత, డా.సంధ్యారాణి, డా.అన్నపూర్ణ, డా.సుజాత, డా.జోత్స్న, డా.ప్రీతి, వీరు నాయక్, ప్రశాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పూలే పోరాట స్ఫూర్తి ఆదర్శం




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నేటి తరం యువత విద్యార్థులు సావిత్రిబాయి పూలే పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. బుధవారం రోజున నగరంలోని అశోక జంక్షన్ దగ్గర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి 193వ జయంతి సందర్భంగా విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్, జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, అనూష, మణికొండ ప్రశాంత్, కార్తీక్, ప్రవళిక, అనూష, శిరీష, పావని, సందీప్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## నిట్ వరంగల్‌లో..



**వరంగల్ వాయిస్, వరంగల్ నిట్ :** నిట్ వరంగల్‌లోని ఇన్‌స్టిట్యూట్‌లోని అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లో బుధవారం తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. సావిత్రీబాయి పూలే కేవలం విద్యకే కాకుండా సామాజిక సమస్యల పరిష్కారానికి కూడా కృషి చేశారని ప్రొఫెసర్లు డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ సతీష్ బెన్, డాక్టర్ ప్రణీత అన్నారు. ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యదర్శి దిలీప్ కుమార్, గుండ కుమార్, సాంబయ్య, టి.భాస్కర్. వి.నరేందర్, గుండపు రవీందర్, ఎ.శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఇతర సిబ్బంది పాల్గొని నివాళులర్పించారు.

## ప్రజాపాలనను పరిశీలించిన కలెక్టర్



**వరంగల్ వాయిస్, జనగామ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన, ఆరు గ్యారెంటీల కార్యక్రమం, జనగామ జిల్లాలో (ఐదవ రోజు) కొనసాగుతున్న పథకాల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ సీహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్ తో కలిసి బచ్చన్నపేట్ మండలం కొడవటూర్, నర్మెట మండలం హన్మతపూర్, తరిగొప్పుల మండలం అక్కరాజుపల్లి, బొత్తలపర్రే, చిల్పూర్ మండలం కొండాపూర్, లింగంపల్లి గ్రామాల్లో ప్రజా పాలన దరఖాస్తు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రాలలో దరఖాస్తుల స్వీకరిస్తున్న ప్రక్రియను స్వయంగా పరిశీలించి దరఖాస్తులను ఎలా నింపుతున్నారనే వివరాలు తెలుసుకున్నారు. దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వీకరించాలన్నారు. ప్రతి కేంద్రంలో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేశామని, ప్రజలు ఎలాంటి సందేహాలున్నా, దరఖాస్తుల పూరింపు తదితర విషయాలు ఇక్కడ తెలుసుకోవచ్చన్నారు. కొన్నిచోట్ల దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన జిరాక్స్ లు, ఫొటోలను అధిక ధరలకు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి కేంద్రంలో ప్రజలందరికీ కావలసినన్ని దరఖాస్తు ఫారాలు సిద్ధంగా అందుబాటులో ఉన్నాయన్నారు. కేంద్రానికి వచ్చిన ప్రతి ఒక్కరి వద్ద నుంచి చివరి దరఖాస్తు తీసుకునే వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. ప్రజా పాలన గ్రామసభలు నిర్వహణ జరుగుతుందని ప్రజల సౌకర్యార్థం దరఖాస్తు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు టెంట్లు కుర్చీలు త్రాగునీరు కల్పించామని, క్యూలైన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఆయన వెంట, ప్రజా పాలన ప్రత్యేక అధికారులు బి.నాగులు, డాక్టర్ నరసయ్య, దామోదర్ రావు, రమేష్, కొర్నిలియస్, స్థానిక ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు ప్రజాపాలన ప్రత్యేక అధికారులు ఉన్నారు.

## కొత్త ఏడాదిలో అన్ని విజయాలే కలగాలి

### ట్రాన్స్‌కో ఏఈ అడ్డగట్ల ప్రమోద్



**వరంగల్ వాయిస్, మొగుళ్లపల్లి :** నూతన సంవత్సరంలో ప్రజలందరికీ, విద్యుత్ ఉద్యోగులకు, రైతులకు అన్ని విజయాలే కలగాలని ట్రాన్స్ కో ఏఈ అడ్డగట్ల ప్రమోద్ ఆకాంక్షించారు. బుధవారం నూతన సంవత్సరంలోకి అడిగిడిన సందర్భాన్ని పురస్కరించుకొని విద్యుత్ ఉద్యోగస్తులు ఏఈ అడ్డగట్ల ప్రమోద్ కు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏఈ ప్రమోద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పోర్ మెన్ యాదగిరి, లైన్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, లైన్ మెన్లు జక్కు రాజేందర్ గౌడ్, శ్రీనివాస్, రఘు, జేఎల్ఎంలు మహిపాల్ రెడ్డి, శ్రీను,శంకర్, రమేష్ ఆన్ మ్యాన్డ్ కార్మికులు వేముల కిరణ్, నరేష్, ఆపరేటర్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన గ్రామసభ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు నియోజకవర్గంలోని 27వ డివిజన్ స్టేషన్ రోడ్డులోని బాబూజీ కమ్యూనిటీ హాల్‌లో బుధవారం ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో వరంగల్ నగరపాలక సంస్థ కమిషనర్ రిజ్వాన్ భాషా, టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, కాశిబుగ్గ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నోడల్ అధికారి కృష్ణారెడ్డి, వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, మున్సిపల్ డీఈ టి.రవికుమార్, ఇండస్ట్రీస్ జీఎం నరసింహమూర్తి, బిల్ కలెక్టర్ వాసుకుల రాజు, డివిజన్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భాషాపాక సదానందం, గుల్లపల్లి రామకృష్ణ, ఎర్రం కమల్, జస్వీర్ సింగ్ పూలే, పాక విశాల్ బాబు, కట్కూరి అన్వేష్, కొండమీది సదానందం, దౌడు నాగరాజ్, మహిళా కాంగ్రెస్ నాయకులు గూడ శారద, జహీరా, గూడ లావణ్య పాల్గొన్నారు.

# సమసమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకం

### డాక్టర్ పరికిపండ్ల అశోక్




**వరంగల్ వాయిస్, కురవి :** విద్యతోనే సమాజంలో గౌరవం–ముందడుగు సాధ్యమని, శాస్త్రీయ ప్రణాళిక–పునశ్చరణతో పరీక్షల్లో విజయం సాధించవచ్చునని, విద్యార్థులు చదువుకునే వయసులోనే వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని, ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, చదువు అనే నిచ్చెనతో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చునని విద్యార్థులు ఇటువంటి ప్రేరణ కార్యక్రమాలను సద్వినియోగపరుచుకోవాలని సైకాలజిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. బుధవారం కురవి మండలంలోని నేరేడలో మోడల్ స్కూల్లో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ సైకాలజిస్టుల సంఘం సహకారంతో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థులకు మూడు నెలల పాటు నిర్వహించే రాష్ట్రవ్యాప్త ప్రేరణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడా రు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల పరీక్ష ఫలితాలను పెంపొందించుట కోసం పరీక్షల్లో విజయం సాధించాలంటే అనే అంశంపై ఉచితంగా ప్రేరణ సదస్సులు నిర్వహిస్తున్నామని, విద్యార్థులు, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సద్వినియోగపరచుకోవాలని, వివరాలకు ఫోన్ నెంబర్ 9989310141లలో సంప్రదించాలని తెలిపారు. విద్యార్థులు చదువుకునే పద్ధతులు జ్ఞాపకశక్తి మెలకువలు టెన్షన్ అధిగమించే మార్గాలను, జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లు ఎదుర్కొని సమస్యలను అధిగమించి ఎలా ముందుకుపోవాలని సోదాహరణంగా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అరుణ, సైబర్ క్రైమ్ ఇన్ స్పెక్టర్ వెంకటేశ్వర్లు, విశ్వేశ్వరయ్య వెల్ఫేర్ సొసైటీ –షేక్ జానీ, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మానుకోట జిల్లా అధ్యక్షుడు కొండ బత్తులఈశ్వర్ ప్రసాద్, బీసీ పొలిటికల్ ఫ్రంట్ నాయకులు లాయర్ యాదగిరి, ఉపాధ్యాయ బృందం వెంకటకృష్ణ, రజిత, రాంనర్సయ్య, ప్రసాద్‌లతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తా

### డీఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకట రమణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్, ఐఎన్ టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తిని సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ డా.కె.వెంకట రమణను శాలువాలు, బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బత్తిని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో పనిచేస్తున్న వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు, నేషనల్ హెల్త్ ప్రోగ్రాంలు, స్టేట్ హెల్త్ ప్రోగ్రాంలు అన్నీ కుడా విజయవంతం చేసి రాష్ట్ర స్థాయిలో మన వరంగల్ జిల్లాను ముందంజలో ఉంచుటకు కృషి చేయాలని, అలాగే వరంగల్ జిల్లాలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నింటిని కూడా పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ డాక్టర్ కె.వెంకటరమణ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో ఉద్యోగుల అన్ని సమస్యలు నా దృష్టికి వచ్చినట్లయితే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు మంచిక ప్రమోద్ కుమార్ గౌడ్, ఆఫీస్ సూపరింటెండెంట్, డిప్యూట్ డీఎంహెచ్‌ఓ డా.యన్.గోపాల్ రావు, డిప్యూటీ డెమో లు ఈదురు అనిల్ కుమార్, నవీన్ రాజ్ కుమార్, రాధిక, మేరీ, విజయలక్ష్మి, రజనీకాంత్, మనోజ, సృజన, సుధా రాణి, సరలా రాణి, పృథ్వీ, నేహా, సరిత, శ్వేత, మధు, శోభ, షమీమ్ తదితరులు పాల్గొన్నారు.



**క్యాలెండర్ ఆవిష్కరణ..**

డీఎంహెచ్‌ఓ డాక్టర్ కే.వెంకటరమణ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన సంవత్సరం 2024 క్యాలెండర్ ను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఇమ్యూనిజతిన్ ఆఫీసర్ డాక్టర్ ఐ.ప్రకాష్, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ జిల్లా ప్రెసిడెంట్ జన్ను కొర్నాల్ , కోశాధికారి రామ రాజేష్ ఖన్నా , జాయింట్ సెక్రటరీ ఎం.శ్రీనివాస్ బాబు, నూకల అంజి, అడ్మినిస్ట్రేషన్ డీపీఓ అర్చన, డిస్ట్రిక్ట్ అకౌంట్ ఆఫీసర్ సునీత , పరికిపండ్ల ఏకనాథం, పృథ్వీ, శ్యామ్ కుమార్, నూరు సంపత్ కుమార్, 104డేటా ఎంట్రీ ఆపరేటర్ మధు, తదితరులు క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**వరంగల్ వాయిస్, రేగొండ :** పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం గోరుకొత్తపల్లి, రేగొండ మండలాల్లో జగయ్యపేట, రంగయ్యపల్లి, రేపాక గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలనలో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించారు. లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజాపాలనలో ఎవరూ ఆందోళన చెందవద్దని, అందరి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని ప్రజల ఆశీస్సులు నమ్మకంతో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సుపరిపాలన అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్యామెల్, తహశీల్దార్ సత్యనారాయణస్వామి, రవి కుమార్, ఎంపీడీవో సురేందర్ గౌడ్, ఏవో వాసుదేవరెడ్డి, ఎంపీఓ రాంప్రసాదరావు, ట్రాన్స్ కో ఏఈ కనకయ్య, మెడికల్ ఆఫీసర్ హిమబిందు, జహీర్ పాష, జడ్పీటీసీ సాయిని విజయ ముత్యం, ఎంపీపీ పున్నం లక్ష్మి రవి, సర్పంచ్ లు పాతపెల్లి సంతోష్, దగ్గు సంధ్యారాణి వేంకటేశ్వరరావు, పోనగంటి తిరుపతి, ఎంపీటీసీలు దుగ్యాల సునీత రాజేశ్వరరావు, వెంగల సుజాత నర్సయ్య, ఉమ్మడి రేగొండ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుటోజు కిష్టయ్య, జిల్లా ఉప అధ్యక్షుడు సురం వీరేందర్, ఓబీసీ మండల ప్రెసిడెంట్ పోనుగోటి వీరబ్రహ్మం, రేగొండ గ్రామ ఉప సర్పంచ్ గండి తిరుపతి గౌడ్, జిల్లా నాయకులు బండారి దేవేందర్, బండి మహేందర్ గౌడ్, పుల్లూరి బాబు రావు, పత్తి ప్రభాకర్, గంధం తిరుపతి, మేకల బిక్షపతి, మాజీ ఎంపీటీసీ పట్టెం శంకర్, న్యాయవాది బోట్ల సుధాకర్, నాయకులు కోలేపాక సాంబయ్య, రోంటాల సదయ్య, మాజీ సర్పంచ్ లు ముడుతనపల్లి శంకరయ్య, బొజ్జమ్ రవి, రాంబాబు, సదయ్యా, జగ్గయ్యపేట గ్రామ కమిటీ అధ్యక్షులు లెంకలపల్లి రవి, ఉప సర్పంచ్ రాజు, ఓం ప్రకాష్, అమ్ముల సదానందం, గుట్ల రవి, కాంగ్రెస్ నాయకులు సందేల మధుకర్, ముడుపు అశోక్ రెడ్డి, వావిలాల రమేష్ , రేగొండ గ్రామ కమిటీ అధ్యక్షులు బోల్లేపల్లి చంద్రమౌళి, సుల్తాన్పూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు కానుగుల తిరుపతి, మాజీ ఎంపీటీసీ బండి సాయిలి గౌడ్, తదితరులు కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు..

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

## ఏసీపీ విజయ్ కుమార్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనరేట్ సైబర్ క్రైమ్ ఏసీపీ విజయ్ కుమార్ అన్నారు. బుధవారం కాకతీయ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివాని కళాశాలలో నిర్వహించిన "సైబర్ జాగ్రోక్త దివాస్" కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలు, సైబర్ చట్టాలు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సైబర్ క్రైమ్, ఏర్పాటు చేసిన ఈ సదస్సు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. సైబర్ నేరాలకు గురి కాకుండా ముందుగానే గుర్తించాలని, మొబైల్ ఫోన్కు – ఈమెయిల్ కు వచ్చే మెసేజ్ ల పట్ల, ఏదయినా సోషల్ మీడియాకు సమాచారానికైనా స్పందించకుండా అప్రమంతంగా ఉండాలన్నారు. మొబైల్ ఫోన్లకు క్రెడిట్ కార్డ్ ల పరిమితి పెంచుతామని వచ్చే సందేశాలకు ఎవరు నమ్మి స్పందించవద్దన్నారు. అదేవిధంగా ఆన్ లైన్ పేమెంట్ సమయంలో క్యూఆర్ కోడ్లను సరైనదిగా ఉన్నాయో లేవో సరిచూసుకొని నగదు లావాదేవీలు చేసుకోవాలన్నారు. ఏదైనా సందేహాలు ఉంటే కస్టమర్ కేర్ కు సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. మహిళలు, చిన్నారులు జాగ్రత్తలు పాటిస్తూ ఇబ్బందులు, అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ చైల్డ్ లైన్ ఫిర్యాదుకు 1098, సైబర్ ఫిర్యాదుకు టోల్ ఫ్రీ నెంబర్ 1930, పోలీస్ సహాయం కోసం డయల్ 100కు సమాచారం అందజేయాలన్నారు. ఈ సదస్సులో సైబర్ క్రైమ్ ఇన్ స్పెక్టర్ లక్ష్మీ నారాయణ, కేయూసీ ఇన్ స్పెక్టర్ అబ్బయ్య, ఎస్ఐ సురేష్, శివాని కాలేజీ ప్రిన్సిపాల్ తో పాటు సైబర్ క్రైం సిబ్బంది పాల్గొన్నారు.

## దాడి కేసులో ఇరు వర్గాలపై కేసు

**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** పాత కక్షలను దృష్టిలో పెట్టుకొని కొట్టుకున్న కేసులో ఇరు వర్గాలపై కేసు నమోదు చేసినట్లు చెన్నారావుపేట ఎస్సై పస్తం శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. డిసెంబర్ 31న రాత్రి లింగగిరి గ్రామానికి చెందిన పులి రమేష్ అతని కుటుంబ సభ్యులు ఒక వర్గంగా, గట్టు విష్ణు, బండారి నవీన్ తోపాటు వారి మిత్రులు కలిసి మరో వర్గంగా ఏర్పడి తగాదా పడి కొట్టుకున్నారన్నారు. దీంతో పులి రమేష్, గట్టు విష్ణు, బండారి నవీన్ లకు గాయాలయ్యాయన్నారు. పులి రమేష్, గట్టు విష్ణు తండ్రి శ్రీనివాస్ ల ఇరువురి ఫిర్యాదు మేరకు రెండు వర్గాలకు చెందిన మొత్తం ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

## ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశానుసారం 56వ డివిజన్ గోపాలపురం కమ్యూనిటీ హాల్ లో జరిగిన ప్రజా పాలన కార్యక్రమాన్ని బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల వెంకట రమేష్ గౌడ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుల స్వీకరణ ఈనెల 6 వరకు ఉంటుందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ యూత్ నాయకులు మేకల పవన్, అఖిల్, నంద, బొట్ల రాజు, వినయ్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## దీపా దాస్ మున్షిని కలిసిన జంగా



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హైదరాబాద్ లో నూతనంగా కాంగ్రెస్ తెలంగాణ ఇంచార్జిగా ఎన్నికైన దీపా దాస్ మున్షిని బుధవారం డీసీసీబీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ నేత జంగా రాఘవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి బొకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఓసిటీలో అయోధ్య అక్షింతల పంపిణీ



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని 19వ డివిజన్ లో బుధవారం అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను సీతారామాంజనేయ స్వామి దేవాలయం నుంచి కాశిబుగ్గ ప్రాంతం ఓసిటీ హౌసింగ్ బోర్డు ప్రాంతాలకు వెళ్లి ప్రతి ఒక్క ఇంటికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల్, సతీష్ కట్టర్ హిందూ, కూచన ఏకాంబరం, పోతన లక్ష్మీ నరసయ్య, రవికుమార్, శిరంశెట్టి పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి పూలే జయంతి



**వరంగల్ వాయిస్, మరిపెడ:** భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త, మాతృమూర్తి సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని గాలివారి గూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు భర్తాపురం మురళిధర్ మాట్లాడుతూ భారతదేశంలో అణగారిన వర్గాల కోసం, ప్రత్యేకంగా మహిళల కోసం విద్యావ్యాప్తి కోసం విశేషంగా కృషి చేసిందని అన్నారు. సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని అందరూ చక్కని విద్య నేర్చుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గుగులోత్ వెంకన్న, ఫైజుద్దీన్, గుగులోత్ బాలు, లింగాల మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** కుల మత భేదాలకు అతీతంగా సమసామాజ స్థాపన లక్ష్యంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి, అంటరానితనం, అసమానతలు విద్యతోనే రూపుమాపడం సాధ్యపడుతుందని మహిళలతో పాటు అందరికీ విద్య నేర్పిన మొదటి మహిళ గురువు సావిత్రిబాయి పూలే అని, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డోనుక దర్గయ్య పిలుపునిచ్చారు. బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో సావిత్రి బాయి పూలే 193వ జయంతిని పురస్కరించుకొని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఈనెపల్లి వెంకటస్వామి, దంతాలపల్లి సోమలింగం, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్టీయూ ఆధ్వర్యంలో..



**వరంగల్ వాయిస్, నడికూడ :** నడికూడ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని పీఆర్టీయూ నడికూడ మండల శాఖ సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి పీఆర్టీయూ నడికూడ మండల శాఖ అధ్యక్షుడు అచ్చ సుదర్శన్ అధ్యక్షత వహించారు. ముందుగా ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పలీత శ్రీహరి, మండల పరిషత్ అధ్యక్షురాలు మచ్చ అనసూర్య, జడ్పీటీసీ కోడెపాక సుమలత, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు, మండల శాఖ అధ్యక్షుడు అచ్చ సుదర్శన్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మండలంలోని మహిళా ఉపాధ్యాయులందరినీ శాలువా ప్రశంసా పత్రంతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు, పీఆర్టీయూ అసోసియేట్ రాష్ట్ర అధ్యక్షుడు నందికొండ రగోతంరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కటుకోజ్వాల సతీష్, ఉపాధ్యక్షుడలు వెల్దండి జగన్నాథం, మామునూరు రాజన్న , ప్రకాష్ రావు, మరియా మణికమ్మ, విజయలక్ష్మి , మండల విద్యాశాఖ అధికారి రమాదేవి, మహిళా కార్యదర్శి రేఖాదేవి, మహిళా ఉపాధ్యక్షురాలు విజయ కుమారి పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతమైన లక్ష్యం ఏర్పరుచుకుని దానిని సాధించే దిశగా ముందడుగు వేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మామ ప్రముఖ వైద్య నిపుణుడు, ఎన్నారై డాక్టర్ హనుమాండ్ల రాజేందర్ రెడ్డి 67వ జన్మదిన వేడుకల సందర్భంగా మండలంలోని చెర్లపాలెం ప్రభుత్వ పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు చదువుకున్న మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహక పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఏర్పాటుచేసిన కేక్ ను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిలతో కలిసి రాజేందర్ రెడ్డి కట్ చేశారు. అనంతరం మెరిట్ సాధించిన విద్యార్థులకు 50 వేల నగదు ప్రోత్సకాలు పంపిణీ చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే క్రమంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారని, వారు పడుతున్న కష్టాన్ని పిల్లలు గుర్తించి ఉత్తమంగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. తల్లిదండ్రుల శ్రమకు తగిన గుర్తింపునివ్వాలని పేర్కొన్నారు. చదువుకుంటున్న పాఠశాలకు, పెంచిన తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. అత్త మామలు ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆశీస్సులతో రాబోయే రోజుల్లో చర్లపాలెం పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దుతానన్నారు. గ్రామానికి చెందిన నరేందర్ రెడ్డి రూ.10వేలు, మంజుల రూ.2500 పాఠశాల అభివృద్ధికి ప్రకటించినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సట్ల నాగలక్ష్మి, ఎంపీటీసీ ధర్మారపు కిరణ్, కాంగ్రెస్ నాయకులు హనుమాండ్ల తిరుపతి రెడ్డి, అనుమాండ్ల నరేందర్ రెడ్డి, పాఠశాల హెచ్ఎం బుచ్చయ్య పాల్గొన్నారు.



# సిద్ధార్థ్‌తో డేటింగ్ ?

సిద్ధార్థ్, అదితి రావు హైదరి మధ్య కుచ్ కుచ్ హోతా హై అని ఎప్పటి నుంచో టాక్ వినిపిస్తోంది. వీరిద్దరూ కలిసి అజయ్ భూపతి దర్శకత్వంలో 'మహా సముద్రం' చిత్రంలో నటించారు. అప్పుడే ఇద్దరి మధ్య ప్రేమ చిగురించిందని ప్రచారం నడుస్తోంది. ఓ సందర్భంలో అలాంటిది ఏమీ లేదంటూ సెలవిచ్చారు. కానీ తరచూ పార్టీలకు, షికార్లకు వెళ్తూనే కనిపించారు. హిట్ పాటలకు రీల్స్ కూడా చేశారు. ఇద్దరూ కలిసి ఎన్నోసార్లు కెమెరాకు చిక్కారు. తాజాగా మరోసారి ఈ జంట వార్తల్లో నిలిచారు. తాజాగా అదితీరావు హైదరీ సిద్ధార్థ్‌తో ఉన్న ఫొటోను షేర్ చేసి 'హ్యాపీ బ్లెస్డ్ గ్రేట్‌ఫుల్' అని పోస్ట్ చేసింది. 'మ్యాజిక్ చేయాలంటే.. ఆనందం, ప్రేమ, నవ్వులు, ఇంద్రదనస్సు..ఉండాలి. ఇవన్నీ నీతోనే సాధ్యం అనే అర్థం వచ్చేలా ఆమె చేసిన పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. దీనిని చూసిన నెటిజన్లు ఇద్దరి మధ్య ఉన్న లవ్‌స్టోరీని అఫీషియల్‌గా చెప్పారనే ఊహల్లో ఉన్నారు. ఇంతకీ సిద్ధార్థ్, అదితీల మధ్యనున్న ప్రేమకు ఇది అఫీషియల్ అనౌన్స్ మెంట్ అనుకోవచ్చా అంటూ ప్రశ్నలు సంధిస్తున్నారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో సిద్ధార్థ్‌తో డేటింగ్‌పై ప్రశ్న ఎదురైంది. దీనిపై ఆమె స్పందిస్తూ అలాంటిడి ఏమన్నా ఉంటే నేనే చెప్తానంటూ మాట దాటవేసింది. అయినా నేనేం చెప్పినా చివరకు మీకు నచ్చినట్లుగానే ఊహించుకుంటారుగా అని కౌంటర్ కూడా వేసింది.




బొమ్మరిల్లు హీరోగా తెలుగు ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్రవేసుకున్న సిద్ధార్థ్ 2023లో చిన్నా సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. సమ్మోహనం, మహాసముద్రం, వీ సినిమాలతో అందరికీ హాయ్ చెప్పింది అదితీరావ్ హైదరి. ఈ హైదరాబాదీ ముద్దుగుమ్మ సిద్ధార్థ్‌తో కలిసి చక్కర్లు కొడుతూ.. నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తన బాయ్ ఫ్రెండ్ సిద్ధార్థ్‌తో కలిసి న్యూ ఇయర్ వెకేషన్ ట్రిప్ వేసింది. ఇంతకీ ఈ ఇద్దరు ఎక్కడికెళ్లారనేది ప్రస్తుతానికి సస్పెన్స్ లో ఉండగా.. ఈ ఫొటోలు మాత్రం నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. మొత్తానికి ఈ క్రేజీ యాక్టర్లు 2024 సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా తమ రిలేషన్‌షిప్‌ను ఇలా అధికారికంగా ఫైనల్ చేశారంటూ ఇప్పుడు నెట్టింట తెగ చర్చించుకుంటున్నారు మూవీ లవర్స్.

# గతేడాది నాకెంతో ప్రత్యేకం

'పుష్ప' మాస్ మసాలా చిత్రంలో ఉత్తమ నటనకుగానూ ఉత్తమ నటుడిగా జాతీయ పురస్కారం అందుకున్నారు. తెలుగు సినిమా చరిత్రలో ఇప్పటి దాకా ఎవరూ సాధించలేని ఘనతను అల్లు అర్జున్ సాధించి చరిత్ర సృష్టించారు. ఈ మేరకు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆయన ఓ ట్వీట్ చేశారు. గత ఏడాది తాను ఎన్నో ముఖ్యమైన పాఠాలు నేర్చుకున్నానని పేర్కొన్నారు. అభిమానులు అందరికీ న్యూ ఇయర్ విషెస్ చెబుతూ.. 2023 అందించిన జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. 'పలు విధాలుగా 2023 నాకెంతో ప్రత్యేకం. గడిచిన ఏడాది నా ప్రయాణంలో భాగమైన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. కృతజ్ఞతతో ఈ ఏడాదికి వీడ్కోలు పలుకుతున్నా' అని ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం.. 'పుష్ప 2'తో బిజీగా ఉన్నారు బన్నీ. ప్రేక్షకుల అంచనాలను అందుకునేలా దర్శకుడు సుకుమార్ 'పుష్ప2'ను రూపొందిస్తున్నారు. జాతర నేపథ్యంలో వచ్చే సన్నివేశంలో అల్లు అర్జున్ గంగమ్మ తల్లిగా కనిపించడం సినిమాకే హైలైట్‌గా ఉంటుందని సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ అభిమానుల్లో ఆసక్తి రేకెత్తించారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతోంది. ఈ ఏడాది ఆగస్టు 15న పుష్ప -2 విడుదల కానుంది.

# కెప్టెన్ మిల్లర్‌గా వస్తోన్న ధనుష్



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ కాంపౌండ్ నుంచి వస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ కెప్టెన్ మిల్లర్. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో ధనుష్ టైటిల్ రోల్ పోషిస్తుండగా.. అరుణ్ మథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే కెప్టెన్ మిల్లర్ ఫస్ట్ సింగిల్ కిల్లర్ కిల్లర్ నెట్టింటిని షేక్ చేస్తోంది. ధనుష్ కెప్టెన్ మిల్లర్‌గా ఎర్రటి స్కార్ఫ్ కట్టుకొని చేతిలో తుపాకీతో అగ్రెసివ్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాడు. తాజాగా కెప్టెన్ మిల్లర్ ప్రీ రిలీజ్ ఈవెంట్ అప్‌డేట్ అందించింది ధనుష్ అండ్ టీం. యాక్టింగ్ మాన్‌స్టర్ ధనుష్.. కెప్టెన్ మిల్లర్ ఆన్ ది వే అంటూ ఇప్పటికే నెట్టింట క్యూరియాసిటీ పెంచేస్తున్నారు అభిమానులు, మూవీ లవర్స్. ధనుష్ కామ్రేడ్ అవతార్‌లో సమరానికి అందరినీ మేల్కొలుపుతున్నట్టుగా ఉన్న కెప్టెన్ మిల్లర్ లుక్ ఇప్పటికే సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ మూవీలో కోలీవుడ్ భామ ప్రియాంక అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్, నివేదితా సతీశ్, అమెరికన్ యాక్టర్, ఆర్ఆర్ఆర్ ఫేం ఎడ్వర్డ్ సొన్నెన్‌బ్లిక్ ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. విప్లవయోధుడు కెప్టెన్ మిల్లర్ స్ఫూర్తితో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ మరో కీలక పాత్రలో నటిస్తున్నాడు. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. సత్య జ్యోతి ఫిలిమ్స్ తెరకెక్కిస్తున్న కెప్టెన్ మిల్లర్ తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. కెప్టెన్ మిల్లర్ ఆడియో రైట్స్‌ను పాపులర్ మ్యూజిక్ లేబుల్ సరిగమ సొంతం చేసుకుంది. పొంగళ్ కానుకగా జనవరి 2024లో రిలీజ్ కానుంది.



# విడుదలపై అనుమానాలు

నాగార్జునతో కొత్త దర్శకుడు విజయ్ బిన్నీ తో చేస్తున్న 'నా సామి రంగ'విడుదల తేదీ అధికారికంగా ప్రకటించారు. జనవరి 14న సంక్రాంతి పండగ సినిమా పోటీలో ఉన్నామని చెప్పారు. ఈ సినిమా విడుదల తేదీతో ఈసారి పోటీ చాలా రసవత్తరంగా వుండబోతోంది అని పరిశ్రమలో అందరూ ఎదురు చూస్తున్నారు. మహేష్ బాబు టించిన 'గుంటూరు కారం' తేజసజ్జ నటించిన 'హనుమాన్' ఊజీనిబీపజీని జనవరి 12న విడుదల అవుతూ ఉండగా, వెంకటేష్ నటించిన 75వ సినిమా 'సైంధవ్' జనవరి 13న, అదే రోజు రవితేజ నటించిన 'ఈగిల్' కూడా విడుదలవుతోంది. ఇప్పుడు నాగార్జున సినిమా జనవి 14న విడుదలవుతోంది అని ప్రకటించారు. ఇదిలా ఉండగా ఇంకో పక్క తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అఫ్ కామర్స్ ఈ సినిమా నిర్మాతలతో సమావేశం అవుతూ వున్నారు. ఎందుకంటే కొన్ని సినిమాలకి థియేటర్స్ దొరకటం కష్టం, అందుకని తేదీలు మార్చుకోండి అని అంటున్నారు, కానీ ఎవరూ వెనక్కి తగ్గటం లేదు. అయితే తాజా సమాచారం ప్రకారం నాగార్జున 'నా సామి రంగా' సినిమా షూటింగ్ ఇంకా చాలా వుంది అని ఒక సమాచారం.








# మాదిగల ఐక్యతే ప్రధాన లక్ష్యం

## మాస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెపాక రవీందర్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, ఉద్యమ సంఘాలతో పాటు వివిధ రంగాలలోని మాదిగ జాతి బిడ్డలను ఒకే వేదిక మీదకు తీసుకురావడమే లక్ష్యంగా మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) పనిచేస్తుందని వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెపాక రవీందర్ తెలిపారు. బుధవారం హనుమకొండ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నూటికి 80శాతం సమాజాన్ని ప్రభావితం చేసే రాజకీయ రంగంలో ఐక్యత సాధించకుండా మొత్తం మాదిగ జాతిని ఐక్యం చేయలేమన్నారు. అన్ని రాజకీయ పార్టీలు మాదిగలను రాజకీయంగా తిప్పుకుంటూ ఇతర సామజిక వర్గాలతో సమానంగా ఆర్థికంగా, రాజకీయ పదవులలో గుర్తింపు ఇవ్వడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సింగిల్ బిగ్గెస్ట్ కులంగా ఉన్నప్పటికీ ఏ ప్రభుత్వం వచ్చినా మాదిగలకు అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలతో పాటు అనేక రంగాలలో మాదిగలు వివక్షతకు గురవుతున్నారు. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు మాదిగలకు గుర్తింపు కోసం మాస్ ఏర్పడిందన్నారు. రాజకీయ, ఉద్యోగ, పాత్రికేయ, డప్పు కళాకారులతో పాటు విద్యార్థి, యువజన, మహిళా రంగాలలో ఉన్న వారిని ఐక్యం చేస్తూ, వారి ఆర్థిక, రాజకీయ, సామజిక అభివృద్ధి కోసం మాస్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంచర్ల రమేష్, ఆరూరి రంజిత్ కుమార్, బంధుగుల వేణు, కొంగర సుదర్శన్, ధర్మపురి శ్రీనివాస్, ఇసంపల్లి సైదులు, కర్ణాకర్, ఎం.కుమారస్వామి, ఎం.మహేందర్, పి.రాజు, జె.కుమార్, ఎం.కరుణాకర్, డి.ప్రశాంత్, జై కుమార్, వి.ప్రవీణ్, బి.రాజు, జే రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ ఇంచార్జిని కలిసిన ఇనుగాల

**వరంగల్ వాయిస్, వరంగల్ :** నూతనంగా ఏఐసీసీ ఇంచార్జిగా నియమితులైన దీప దాస్ మున్షీని బుధవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, పరకాల ఇంచార్జి ఇనుగల వెంకట్ రామి రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పరకాలలో రేవూరి ప్రకాశ్ రెడ్డి విజయానికి చేసిన కృషితో పాటు తనకు ఎమ్మెల్సీ టికెట్ ఇస్తామన్న హామీని గుర్తుచేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ను కూడా ఇనుగాల కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



# తహసీల్దార్ ఇక్బాల్‌కు సన్మానం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** తహసీల్దార్ల సంఘం స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన వరంగల్ తహసీల్దార్ ఎండి ఇగ్బాల్ ను వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షుడు గజ్జల రామ్ కిషన్, కార్యదర్శి జె.వేణుగోపాల్ ఆధ్వర్యంలో కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళా విద్యా ప్రదాత సావిత్రిబాయి ఫూలే

**వరంగల్ వాయిస్, వరంగల్ :** పూలే ఆశయ సాధన సమితి (పాస్) ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193 వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలోనే బడుగు, బలహీన వర్గాలకు విద్య నేర్పిన మొట్టమొదటి మహిళా విద్యా ప్రదాత సావిత్రిబాయి పూలే అని కొనియడారు. తన చిన్నతనం నుండే మహిళలను చైతన్యవంతం చేయడానికి ఎన్నో పాఠశాలలు స్థాపించి ముందుకు నడిపించిన దారిదీపం అన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన బీసీ నాయకులు, ఆచార్య కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకుని మహిళలు సేవాదృక్పథంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాస్ నాయకులు డాక్టర్ శివనాగయ్య, డాక్టర్ గడ్డం కృష్ణ, దడబోయిన శ్రీకాంత్, డాక్టర్ వంగల సుధాకర్, రాంమూర్తి, పద్మ, సురేష్ నాయక్, శివకృష్ణ, అవంతిక, ప్రభాకర్, నవ్య, రాజశేఖర్ పాల్గొన్నారు.




## కంది శిరీషకు సన్మానం

**వరంగల్ వాయిస్, పరకాల :** సావిత్రిబాయి పూలే 193 వ జయంతి వేడుకలను పరకాల పట్టణంలోని అంబేద్కర్ భవనంలో స్వేరో ఇంటర్నేషనల్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అమ్మ ఒడి సుభద్ర శ్యామల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల మున్సిపల్ వార్డు ఆఫీసులో పనిచేస్తున్న కంది శిరీషతో పాటు ఉన్నత ఉద్యోగాలు చేస్తున్న మహిళలు, గ్రామ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వేరో విద్యార్థి సంఘం ఎస్ ఎస్ యూ వరంగల్ జిల్లా అధ్యక్షుడు బొచ్చు రాజు, నాయకులు ఎల్తూరి శ్రీ వర్ధన్, బహుజన్ సమాజ్ పార్టీ పరకాల అసెంబ్లీ ఇంచార్జి ఆముదాల పెల్లి మల్లేశం గౌడ్, బీఎస్పీ పరకాల అసెంబ్లీ అధ్యక్షుడు ఎల్తూరి శ్రీనివాస్, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సీపీ ఆకస్మిక తనిఖీలు



**వరంగల్ వాయిస్, తరిగొప్పుల :** వెస్ట్ జోన్ పరిధిలోని తరిగొప్పుల పోలీస్ స్టేషన్ ను బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న సీపీ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, అధికారుల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నమోదైన కేసుల వివరాలతో పాటు, వాటి స్థితిగతులపై ఆరా తీశారు. అనంతరం శాంతిభద్రతల పర్యవేక్షణలో భాగంగా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత స్టేషన్ అధికారికి పలు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో వెస్ట్ జోన్ డీసీపీ సీతారాం, జనగాం ఏసీపీ దేవేందర్ రెడ్డి, నర్మెట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ సాయి రమణ, జనగాం ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.




# ఇంటింటికీ అయోధ్య అక్షింతలు

## భద్రకాళి మహిళా సంక్షేమ మండలి ఆధ్వర్యంలో పంపిణీ

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ నగరంలోని రంగసాయిపేట భద్రకాళి మహిళా సంక్షేమ మండలి ఆధ్వర్యంలో బుధవారం అయోధ్య నుంచి వచ్చిన శ్రీ సీతారాముల అక్షింతలు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. మూడో రోజు అక్షితల పంపిణీ రంగసాయిపేట పురవీధుల్లోని ప్రతి ఇంటికీ అందజేశారు. ఈనెల 22న అయోధ్యలోని శ్రీ రామ మందిరంలో శ్రీ బాల రాముని ప్రతిష్టాపన కార్యక్రమంలో ఉన్నందున అక్షింతలతోపాటు ఆహ్వాన పత్రికలను రామ మందిరం ఫొటోను భద్రకాళి మహిళా సంక్షేమ మండలి ఆధ్వర్యంలోని మహిళలు అందజేయడం జరిగింది. అదేవిధంగా జైశ్రీరామ్ అనే నినాదంతో ప్రతి ఇంటిలో నామస్మరణ చేయించారు. ఈ కార్యక్రమంలో భద్రకాళి మహిళా సంక్షేమ మండలి బాధ్యులు పోతు రమాదేవి, గజ్జి రమాదేవి, చిట్ల సంధ్యారాణి, కావటి రమాదేవి, భైరశెట్టి కవిత, బజ్జూరి జయ గౌరీ, మిట్టపల్లి రమాదేవి, మాటేటి శారద, తిరునగర గీత, పోతు ధనలక్ష్మి, పంగ అనుష, సకినాల సునీత, కావటం సరస్వతి, బంగారి సుమలత, గడదాసు రమాదేవి, ఆకుతోట అనూష, కుసుమ కవిత, గాదె రమ, పిట్ట మంజుల తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com